

రాష్ట్రకమిటి సమావేశాల సన్నాహక సమావేశంలో ప్రసంగిస్తున్న వి.నాగరాజు

సిపిఎం రాష్ట్రకమిటీ సమావేశాలను జయప్రదం చేయండి

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

మే 8–10 తేదీల్లో తిరుపతిలో జరగనున్న సిపిఎం రాష్ట్ర కమిటీ సమావేశాలను జయప్రదం చేయాలని పార్టీ శ్రేణులకు ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు పిలుపునిచ్చారు. ఈ సమావేశాలకు సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి ఎంఎ బేబి, జాతీయ నాయకులు బివి రాఘవులుతో పాటు, రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, రాష్ట్ర నేతలు పాల్గొంటారని తెలిపారు. మూడు రోజుల పాటు జరిగే ఈ సమావేశాల్లో ప్రజా సమస్యలపై చర్చించి, భవిష్యత్‌లో చేపట్టే ఉద్యమాలకు రూపకల్పన చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ సమావేశాల సందర్భంగా మే 8న వందలాదిమందితో కచ్చాపి ఆడిటోరియంలో బహిరంగసభ జరుగుతుందని, పెద్దఎత్తున శ్రేణులు తరలిరావాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర కమిటీ సమావేశాల జయప్రదానికి ప్రజలు సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నగర కార్యదర్శి కె.వేణుగోపాల్, నగర నేతలు టి.సుబ్రమణ్యం, ఎన్.మాధవ్, పి.బుజ్జి, పి.చిన్న, పి.రమేష్, ఎం.జయంతి పాల్గొన్నారు.

'మెగా' తిప్పలు 'ఇంతింత కాదయా..'

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

మదనపల్లి–నాయుడుపేట ఆరు లేన్ల జాతీయ రహదారి విస్తరణ పనుల పేరిట సుమారు రెండు వేల కోట్ల ప్రజా ధనాన్ని తన జేబులో వేసుకుంది మెగా సంస్థ. అయితే ఆ ప్రజల భద్రతను మాత్రం గాలికొదిలేసింది. రోడ్డు నిర్మించారే కానీ ఎక్కడా సూచిక బోర్డులు ఏర్పాటు చేయలేదు. ముఖ్యంగా సర్వీసు రోడ్లలో సూచిక బోర్డులు లేని కారణంగా నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి. హైవేలో కంటే సర్వీసు రోడ్లలో ప్రమాదాలు అధికంగా జరుగుతుండటం గమనార్హం. పలు ప్రధాన గ్రామాల నుంచి జాతీయ రహదారిని కలిపే క్రమంలో మెగా సంస్థ సర్వీసు రోడ్లు నిర్మించింది. పలు చోట్ల అండర్ బ్రిడ్జ్ లను కూడా ఏర్పాటు చేసింది. అయితే బ్రిడ్జిలకు అటు వైపు.. ఇటు వైపు సర్వీసు రోడ్లు వేయడంతో ఏ వాహనం ఎటు వస్తుందో తెలియక రెప్ప పాటులో ప్రమాదాలు జరుగుతున్నాయి. తొట్టంబేడు మండలంలోని పెద్ద కన్నలి, పొయ్య, బసవయ్యపాలెం, శ్రీకాళహస్తి మండలంలోని ఊరందూరు అండర్ బ్రిడ్జి ల వద్ద ఇప్పటికే పలు ప్రమాదాలు చోటు చేసుకున్నాయి. పలువురు దుర్మరణం చెందగా, ఇంకొందరు గాయాలపాలయ్యారు. ఈ నేపథ్యంలో శుక్రవారం కూడా బసవయ్యపాలెం అండర్ బ్రిడ్జి వద్ద రెండు ఆర్టీసీ బస్సులు ఢీ కొన్నాయి. అయితే అదష్టవశాత్తు ప్రయాణీకులు స్వల్పగాయాలతో బయటపడ్డారు. తిరుపతి నుంచి

బసయ్యపాలెం అండర్‌బ్రిడ్జి వద్ద బస్సులు ఢీకొనడంతో గొడవ పడుతున్న ఆర్టీసీ సిబ్బంది

సర్వీస్ రోడ్లలో లేని సూచిక బోర్డులు రోజూ ప్రమాదాలే..

విజయవాడకు వెళ్తున్న తిరుపతి డిపోకు చెందిన ఆర్టీసీ డిపో బస్సు, తిరుపతి నుంచి నెల్లూరు వెళ్తున్న గూడూరు డిపో బస్సు బసవయ్య పాలెం అండర్ బ్రిడ్జి కింద నుంచి ఒక బస్సు, పక్క నుంచి ఇంకో బస్సు ఒక్కసారిగా సర్వీస్ రోడ్డులోకి వచ్చాయి. అయితే డ్రైవర్లు చాకచక్యంగా వ్యవహరించడంతో బస్సులు రెండు స్వల్పంగా ఢీకొని పక్కకు జరిగాయి. ఒక్కసారిగా కుదుపులకు లోనవడంతో బస్సులోని ప్రయాణికులు కొందరు స్వల్పంగా గాయపడ్డారు. అయితే ఎవరికి తీవ్ర గాయాలు కాకపోవడంతో ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు. అయితే డ్రైవర్లు నీది తప్పు.. నీదే తప్పు అంటూ వాగ్వాదానికి దిగడంతో అర్ధగంటసేపు వాహన రాకపోకలు స్తంభించిపోయాయి. చివరికి ఆర్టీసీ అధికారులు ఫోన్లో డ్రైవర్లకు సర్ది చెప్పడంతో బస్సులు తిరిగి బయలుదేరాయి. మెగా సంస్థ నిర్లక్ష్యం కారణంగా ఇలాంటి ప్రమాదాలు నిత్య కృత్యంలా మారాయని ప్రజలు మండిపడుతున్నారు. ప్రమాదకర ప్రదేశాల్లో సూచిక బోర్డులు, వేగ నియంత్రణకు స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.



లేబర్‌కోడ్ బుక్‌లెట్‌ను ఆవిష్కరిస్తున్న మాజీ ఎంపి పి.మధు

'లేబర్‌కోడ్' బుక్‌లెట్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - తిరుపతి సిటి

మే 20వ తేదీన దేశవ్యాప్తంగా జరగనున్న సమ్మెను జయప్రదం చేయాలని సిపిఎం మాజీ రాజ్యసభ సభ్యులు పెనుమల్లి మధు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా 'లేబర్‌కోడ్' బుక్‌లెట్‌ను శుక్రవారం సిఐటియు కార్యాలయంలో ఆయన ఆవిష్కరించారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కార్మిక, రైతాంగ, ప్రజా వ్యతిరేక విధానాలను నిస్సిగ్గుగా అమలు చేస్తోందని, అదానీ కార్పొరేట్ అనుకూల ప్రభుత్వంగా తయారయ్యిందని దుయ్యబట్టారు. కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న అనేక హక్కులను కలంపోటుతో రద్దు చేయటానికి మోడీ ప్రభుత్వం పూనుకుందని, గతంలోని ఏ ప్రభుత్వమూ చేయని దుందుడుకు పద్ధతులను అనుసరిస్తోందన్నారు.

తిరుపతి జిల్లాలోని అన్ని మండలాల్లో మేడే సందర్భంగా పతాకావిష్కరణలు చేపట్టాలని, మే 20 తేది చేపట్టనున్న సమ్మె జయప్రదానికై వివిధ రూపాలలో ఇప్పటి నుంచే ప్రచార కార్యక్రమాలు చేపట్టాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నేతలు జి. బాలసుబ్రమణ్యం, టి. సుబ్రహ్మణ్యం, ఎస్. జయచంద్ర, వేణుగోపాల్, మాధవ్, బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

ఉగ్రవాదుల దాడులను నిరసిస్తూ... శాంతియుత ప్రదర్శనలు

సూళ్లూరుపేటలో..

ప్రజాశక్తి - క్యాంపస్, యంత్రాంగం

జమ్మూకాశ్మీర్‌లోని పెహల్గామ్‌లో పర్యాటకులపై ఉగ్రవాదులు జరిపిన దాడిని నిరసిస్తూ ఎస్వీయూ పరిపాలనా భవనం ఎదుట విశ్వ విద్యాలయం అధికారులు, ఉద్యోగులు, విద్యార్థులు నిరసన తెలిపారు. శుక్రవారం పరిపాలనా భవనం ఎదుట మృతులకు నివాళి అర్పించారు. ఇన్‌ఛార్జి వీసీ ఆచార్య అప్పారావు, రిజిస్ట్రార్ భూపతినాయుడు మాట్లాడుతూ ఇది చాలా బాధాకరమైన సంఘటన అని, దుఃఖ సమయంలో దేశానికి అచంచల మద్దతు తెలియజేస్తున్నామన్నారు.

తిరుపతి నాలుగుకాళ్ల మండపం వద్ద జనసేన ఆధ్వర్యంలో మూడు రోజు మానవహారం నిర్వహించారు. ఎంఎల్‌ఎ ఆరణి శ్రీనివాసులు పాల్గొన్నారు. గాంధీ విగ్రహం నుంచి అంబేద్కర్ సర్కిల్ వరకు ర్యాలీ సాగింది. ఈ కార్యక్రమాల్లో జనసేన ఉమ్మడి జిల్లా అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్, కార్పొరేటర్ లు ఎస్ కె బాబు, నరసింహాచ్చారి, వరికుంట్ల నారాయణ పాల్గొన్నారు.

– శ్రీకాళహస్తిలో జనసేన ఆధ్వర్యంలో నియోజకవర్గ ఇన్‌ఛార్జి వినుత కోట నాయకత్వంలో బేరివారి మండపం వద్ద మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పేట చంద్ర శేఖర్, తోట గణేష్ పాల్గొన్నారు.

– బుచ్చినాయుడు కండ్రిగలో బస్టాండ్ ఆవరణలో జనసేన పార్టీ మండల కన్వీనర్ బాష, కొత్తపాలెం సర్పంచి హరిప్రసాద్, పార్లపల్లి సర్పంచి చలపతి ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో నిరసన తెలిపారు. తీవ్రవాద దుశ్చర్య పిరికిపంద చర్యని, అమాయకులను బలిగొన్నారని మండిపడ్డారు.

– పుత్తూరు టౌన్‌లో... బార్ అసోసియేషన్ న్యాయవాదులు కోర్టును బహిష్కరించి కోర్టు ఆవరణలో కొవ్వొత్తులతో ప్రదర్శన నిర్వహించారు. అసోసియేషన్ అధ్యక్షులు కె.పురుషోత్తం, కార్యదర్శి మురళిరెడ్డి పాల్గొన్నారు. న్యాయవాదుల సంఘం నాయకులు ఎం సంజీవి. శేషాచలం, రవి వర్మ, నరేంద్ర కుమార్, రాజేష్, చంద్రశేఖర్ రెడ్డి, మాడ శ్రీనివాసులు పాల్గొన్నారు.

పుత్తూరులో..

– సూళ్లూరుపేటలో జనవిజ్ఞాన వేదిక, యుటిఎఫ్, సిఐటియు ఆధ్వర్యంలో తహాశీల్దార్ కార్యాలయం నుంచి కొవ్వొత్తుల ర్యాలీ అంబేద్కర్ విగ్రహం వరకూ సాగింది. మానవహారంగా నిలబడి భారతదేశంలో జరిగిన ఉగ్రవాదుల దాడిని ఖండించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు సుంకర అల్లయ్య, కె.లక్ష్మయ్య, యుటిఎఫ్ నాయకులు చంద్రశేఖర్, ప్రభాకర్, సునీల జన విజ్ఞాన వేదిక నాయకులు డాక్టర్ ధనుంజయులు, రాజేష్ బాబు, రామ్మూర్తి, మస్తాన్, శామ్యూల్, రవి,కుమారి కిరణ్, సర్దార్,నాగరాజ , సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

రేణిగుంటలో... సిపిఎం, సిపిఐ, మొబైల్ షాపు యూనియన్ యాజమాన్యం, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం రేణిగుంట అంబేద్కర్ విగ్రహం నుంచి బస్టాండ్ వరకూ కొవ్వొత్తులతో శాంతియుత ర్యాలీ చేపట్టారు. ఉగ్రవాదం, మతోన్మాదం నశించాలి, భారతీయ ఐక్యత వర్ధిల్లాలి, హిందూ ముస్లీం క్రైస్తవుల ఐక్యత వర్ధిల్లాలి అంటూ నినాదాలు హోరెత్తాయి. ఈ కార్యక్రమంలో రేణిగుంట గ్రామ సర్పంచి నగేష్, మొబైల్ షాప్ యూనియన్ నాయకులు అహ్మద్ భాష, గౌస్, రాము, జలీల్, ఆశ స్వచ్ఛంద సంస్థ జూలియన్ రాజు, సిపిఐ పార్టీ నాయకులు తులసి రాజన్, చలపతి, ఖాదర్ వల్లి, సిపిఎం పార్టీ ప్రాంతీయ కమిటీ కన్వీనర్ కొండ్రెడ్డి హరినాథ్, సీనియర్ నాయకులు వెంకటరమణ, ఐద్వా మండల కార్యదర్శి మరియు ఎంపీటీసీ సభ్యురాలు రాజేశ్వరి, రేణిగుంట సిపిఎం పార్టీ కార్యదర్శి ఈశ్వరమ్మ, ముస్లిం మైనార్టీ ఆవాజ్ కార్యదర్శి దిలీప్ భాషా, ఏర్పేడు మండలం సిఐటియు కార్యదర్శి కరీముల్లా, రేణిగుంట సిఐటియు మండల అధ్యక్షుడు సెల్వరాజ్, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు రంగయ్య పాల్గొన్నారు.

బిఎన్ కండ్రిగలో..

తిరుమల భద్రతలో డ్రైవర్లది కీలక పాత్ర

క్యాబ్‌డ్రైవర్లు, ఓనర్లకు పోలీసుల అవగాహన

ప్రజాశక్తి - తిరుమల

తిరుమల భద్రతలో డ్రైవర్లది కీలక పాత్రని టిటిడి చీఫ్ అండ్ విజిలెన్స్ అండ్ సెక్యూరిటీ అధికారి హర్షవర్ధన్‌రాజు అన్నారు. జమ్మూకాశ్మీర్‌లో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులు, కేంద్ర నిఘా వర్గాల హెచ్చరికల నేపథ్యంలో తిరుమలలో క్యాబ్‌లు నడుపుతున్న 400 మంది డ్రైవర్లు 50 మంది ఓనర్లతో శుక్రవారం సమావేశమయ్యారు. ఆలయ పరిసరాల్లో అనుసరించాల్సిన విధానాల గురించి అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ.. తిరుమల భద్రతలో డ్రైవర్లది కీలకమైన పాత్ర అన్నారు. డ్రైవర్లు తప్పనిసరిగా లైసెన్స్ కలిగి ఉండాలని తెలిపారు. నిషేధిత వస్తువులను తిరుమలకు తీసుకురాకూడదని, ఒకవేళ ఎవరైనా తీసుకొచ్చినట్లు గుర్తిస్తే వెంటనే పోలీసులకు సమాచారమివ్వాలని అన్నారు. ఎవరైనా నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. దొంగలు, నేరస్థులు ఎవరైనా టాక్సీలు ఎక్కితే.. భద్రత దష్ట్యా వెంటనే పోలీసు సిబ్బందికి గానీ, డయల్ 112కి సమాచారమివ్వాలన్నారు. ఒక్కోసారి చిన్న సమాచారమే.. పెద్ద ఉపద్రవం నుంచి భక్తులను కాపాడవచ్చన్న సంగతిని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలన్నారు. తిరుమలలో ప్రతి ఒక్కరూ.. ఒక సైనికుడిలా పని చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

ఇస్రో మాజీ చైర్మన్ కస్తూరి రంగన్‌కు ఘన నివాళి

ప్రజాశక్తి-సూళ్లూరుపేట

ఇస్రో మాజీ చైర్మన్ కె.కస్తూరి రంగన్ (84) కన్నుమూశారు. బెంగళూరులోని తన నివాసంలో శుక్రవారం ఉదయం తుది శ్వాస విడిచారు. 1994 నుంచి 2003 వరకు ఇస్రో చైర్మన్‌గా ఉన్న కస్తూరి రంగన్ పిఎస్‌ఎల్వి, జిఎస్‌ఎల్వి అభివద్ధిలో కీలక పాత్ర పోషించారు. 2020 జాతీయ విద్యా విధానం రూపకల్పన కమిటీ చైర్మన్ గా నియమతులయ్యారు. అలాగే జవహర్ లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయం ఛాన్సలర్‌గా కస్తూరి రంగన్ పనిచేశారు. 2003–2009 మధ్య రాజ్యసభ సభ్యుడిగా ఉన్న కస్తూరి రంగన్ పద్మశ్రీ, పద్మభూషణ్, పద్మ విభూషణ్ పురస్కారాలు అందుకున్నారు. ఆయన ఎంపీ నిధుల నుండి సూళ్లూరుపేటలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉన్న హెరిటేజ్ భవన అభివద్ధికి నిధులు కేటాయించిన మహోన్నత వ్యక్తి. శ్రీహరికోటలో ఉద్యోగులు కే.కస్తూరి రంగన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

- క్యాంపస్‌లో.. ఎస్వీయూలో నివాళి అర్పించారు. ఎస్వీయూ ఇన్‌ఛార్జి వీసీ ఆచార్య అప్పారావు డాక్టర్‌కస్తూరిరంగన్‌తో దీర్ఘకాల అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. అంతరిక్ష విజ్ఞాన శాస్త్రం, జాతీయ విద్యాభివృద్ధికి ఆయన చేసిన విశేష కృషికి గుర్తింపుగా శ్రీ వెంకటేశ్వర విశ్వ విద్యాలయం ఆయనకు డాక్టర్ ఆఫ్ సైన్స్ గౌరవ డిగ్రీని ప్రదానం చేసిందని గుర్తు చేశారు. 2022, జూన్‌లో ఎస్వీయూలో జరిగిన స్నాతకోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారని పేర్కొన్నారు. ఆయన మరణం శాస్త్రీయ విద్యావర్గాలకు తీరని లోటని పేర్కొన్నారు.

(ఫైల్‌ఫొటో)

శ్రీవారి సేవకులకు మెరుగైన శిక్షణ : ఈవో

ప్రజాశక్తి - తిరుమల

తిరుమల శ్రీవారి దర్శనార్థం వచ్చే భక్తులకు సేవలు అందిస్తున్న శ్రీవారి సేవకులకు మరింత మెరుగైన శిక్షణ ఇచ్చేందుకు చర్యలు చేపట్టాలని టిటిడి ఈవో జె. శ్యామల రావు అధికారులను ఆదేశించారు. తిరుపతి టిటిడి పరిపాలనా భవనంలోని సమావేశ మందిరంలో శుక్రవారం అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ దేశంలోని వివిధ ప్రాంతాల నుండి ముఖ్యంగా దక్షిణ భారత దేశం నుంచి శ్రీవారి సేవ చేసేందుకు శ్రీవారి సేవకులు అధిక సంఖ్యలో తిరుమల వస్తున్నారని వారందరికి ప్రణాళికా బద్ధంగా శిక్షణ ఇచ్చి అత్యుత్తమ సేవకులుగా తీర్చి దిద్దేందుకు కార్యాచరణ సిద్ధం చేయాలని సూచించారు. అంతేకాక మెడికల్, విద్య, ఇంజనీరింగ్, ఐటీ, క్యాటరింగ్, కల్చరల్, గోసేవ తదితర రంగాల నుండి నిపుణులను శ్రీవారి సేవలో భాగస్వామ్యం చేసేందుకు పటిష్ఠ చర్యలు చేపట్టాలన్నారు. ప్రవాసాంధ్రులు కూడా శ్రీవారి సేవ చేసేందుకు వీలుగా ఏర్పాట్లు చేయాలన్నారు. ఇందుకుగాను ఐటీ అప్లికేషన్ లో అవసరమైన మార్పులు చేయాలన్నారు. ఇప్పటికే మరింత మెరుగైన శ్రీవారి సేవపై శిక్షణ కోసం పుట్టపర్తి, ఈశా ఫౌండేషన్ , ఆర్ట్ ఆఫ్ లివింగ్ తదితర సంస్థల నుండి అభిప్రాయాలను సేకరించారని, సదరు నిపుణుల అభిప్రాయాలను క్రోడీకరించాలని సూచించారు. శిక్షణలో మెడిటేషన్, యోగా, నైపుణ్యాభివద్ధి, వైద్య సేవలు, సామర్థ్యాల పెంపు, అభిప్రాయ సేకరణ తదితర అంశాలపై ప్రత్యేక దష్టి సారించాలని సూచించారు. ఇప్పటికే శిక్షణ తీసుకున్న సీనియర్ శ్రీవారి సేవకులను మాస్టర్ ట్రైనర్స్ గా తీర్చిదిద్దాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి, జేఈవో వి. వీరబ్రహ్మం, స్విమ్స్ మెడికల్ సూపరింటెండెంట్ డా. రామ్, డీన్ అల్లాడి మోహన్, జీఎం ట్రాన్స్ ఫోర్ట్ శేషా రెడ్డి, అన్నదానం ప్రత్యేక అధికారి జీఎల్ ఎన్ శాస్త్రీ, డిప్యూటీ ఈవో రాజేంద్ర కుమార్ పాల్గొన్నారు.

బీసీవై పార్టీకి కష్ణవేణి యాదవ్ రాజీనామా

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం):

భారత చైతన్య యోజన పార్టీలో చేరి 2024 తిరుపతి శాసనసభ అభ్యర్థిగా పోటీ చేసిన కష్ణవేణి యాదవ్ కుటుంబ బాధ్యతల వలన పార్టీ బాధ్యతల నుండి తప్పుకుంటున్నట్లు ఓ ప్రకటనలో తెలిపారు. ఇన్నాళ్లుగా పార్టీలో సహాయ సహకారాలు అందించిన ప్రతి ఒక్కరికి కతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు.

నాయీ బ్రాహ్మణులకు బాబు భరోసా

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

క్షౌరవత్తిని ఆధారంగా చేసుకొని బతుకు జీవనం సాగిస్తున్న నాయీ బ్రాహ్మణులకు చంద్రబాబు భరోసా కల్పిస్తున్నారని టీడీపీ నాయీ బ్రాహ్మణ సాధికార సమితి తిరుపతి పార్లమెంటు సోషల్ మీడియా కన్వీనర్ కోట చంద్రశేఖర్ అన్నారు. నాయీ బ్రాహ్మణులకు ఇచ్చిన హామీలను చంద్రబాబు నెరవేరుస్తున్నారనీ, అందులో భాగంగానే దేవాలయాల్లో పనిచేసే నాయీ బ్రాహ్మణులకు కనీస వేతనం రూ.20 వేల నుండి రూ.25 వేలకు పెంచుతూ నిన్నటి రోజు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని చంద్రశేఖర్ హర్షం వ్యక్తం చేశారు. డి.కృష్ణ మూర్తి, గంగనపల్లి రమేష్ బాబు, వెంకటస్వామి పాల్గొన్నారు.

పారదర్శకంగా ఓటర్ల జాబితా తయారీ : డిఆర్‌ఓ

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

పారదర్శకంగా ఓటర్ల జాబితా తయారు చేసేందుకు రాజకీయ పార్టీలు సహాయ సహకారాలు అందించాలని జిల్లా రెవెన్యూ అధికారి నరసింహులు తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాస్థాయి రాజకీయ పార్టీల సమావేశం పార్టీల ప్రతినిధులతో జరిగింది. డిఆర్‌ఓ మాట్లాడుతూ ప్రతినెలా జిల్లాస్థాయిలో జాతీయ రాష్ట్ర గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టరేట్ ఎలక్షన్ సెల్ సూపరింటెండెంట్ ప్రసాద్, డిటి ఉషారాణి, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఆరడుగుల లోతున్న మురికినీటి గుంత

బొమ్మల క్వార్టర్స్‌లో 'మురుగు' సమస్యకు... మోక్షమెప్పుడో...?

రాజకీయ విద్వేషాలతో సమస్య జఠిలం

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)

దశాబ్దాల కాలంగా బొమ్మల తయారీనే నమ్ముకుని జీవనం గడుపుతున్న వారికి మురుగునీటి సమస్యతో ఉక్కిరి బిక్కిరి అయిపోతున్నారు. మురుగునీరు చేరిపోవడంతో దోమలు అధికమై నిద్ర పోనివ్వడం లేదని, మరోవైపు కాలవలో మురుగునీరు పోకుండా ఇళ్లలోకి వస్తున్నాయని స్థానికులు వాపోతున్నారు. 20 ఏళ్లుగా ఎన్నడూ ఇలాంటి మురుగు సమస్య తమ కాలనీలో లేదని, అధికారులకు చెప్పినా ఇటువైపుగా వచ్చిన పాపాన పోలేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాజకీయ విద్వేషాలతో సమస్య జఠిలం అవుతుందని వాపోయారు.

మంగళం పరిధిలోని తిరుమల నగర్ గ్రామపంచాయతీ బొమ్మల క్వార్టర్స్‌లో గత మూడు నెలలుగా మురుగునీరు కాలనీ నుండి బయటకు పోకుండా కాలువలు నిండిపోయి దుర్భర జీవితాన్ని గడుపుతున్నామని, అధికారులకు చెప్పినా ఏమాత్రం పట్టి పట్టనట్టు వ్యవహరించడంపై ఇక్కడి ప్రజలు ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్న పరిస్థితి. బొమ్మల క్వార్టర్స్ నుండి కాలువలు గుండా పోయే మురుగునీరు ఇటీవల రోడ్డు అవతల ఫ్లాట్ దారుడు వాళ్ల స్థలానికి ప్రహరీని నిర్మించుకునే క్రమంలో మురుగునీటి కాలువలో పైపులు వేయడంతోనే సమస్య మొదలయిందని, పంచాయితీ సెక్రటరీకి చెప్పిన పట్టించుకోవడం లేదని, జిల్లా అధికారులైనా స్పందించి తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నారు.

పడితే అంతే సంగతులు.....

బొమ్మల క్వార్టర్స్ లో మురుగునీటి సమస్య అధికమై మురుగునీరు రోజురోజుకు పెరుగుతూ తిరుపతి–కరకంబాడి మార్గానికి ఆనుకుని ఉండడంతో ప్రమాదం పొంచి ఉంది. మురుగుగుంట ఐదు నుండి ఆరు అడుగుల లోతులో ఉండడంతో స్థానికులు బెంబేలెత్తిపోతున్నారు. పొరపాటున మురుగుగుంట వైపు చిన్నపిల్లలు కానీ, ప్రధాన రోడ్డు కనుక ఏదేని ప్రమాదం జరిగితే 8 అడుగుల దూరంలో ఉన్న మురుగునీటి గుంటలో పడితే అంతే సంగతులు. అసలే వేసవి సెలవులు ప్రకటించడంతో చిన్నపిల్లలు వీధుల వెంబడి ఆడుకోవడానికి వీలు లేకుండా పోయింది. కాలువల నిండా మురుగు నీరు నిండి ఉంది. బొమ్మల క్వార్టర్స్ లో ఐదేళ్ల లోపు చిన్నపిల్లలు దాదాపు 50 మంది ఉన్నట్లు ఇక్కడి స్థానికులు చెబుతున్నారు. ఏదేని ప్రమాదం జరగకముందే మురుగు సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

రాజకీయ విద్వేషాలతోనే.....

బొమ్మల క్వార్టర్స్ లో మురుగు సమస్యను పరిష్కరించకుండా అలానే వదిలేయడం పట్ల స్థానిక ప్రజలు రాజకీయ విద్వేషాలతోనే సమస్యను పట్టించుకోవడంలేదని ఆరోపిస్తున్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా బొమ్మల క్వార్టర్స్ ప్రజలు నిలిచారని, అందుకనే ఇన్నాళ్లుగా మురుగునీరు చేరి ఇబ్బందులు పడుతున్న అధికారులు పట్టించుకోవడం లేదని బహిరంగంగానే ప్రజలు చెబుతున్న పరిస్థితి. అధికారికి ప్రజలందరూ సమానమే కదా అని, తాము పంచాయతీలో భాగమే కదా అని, సమస్య పట్ల ఇంతటి కర్కశ వైఖరి ఎందుకంటూ అధికారుల తీరుపై మండిపడుతున్నారు. మురుగునీటి గుంట వలన ఏదేని ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని ప్రశ్నిస్తున్నారు. వెంటనే సమస్య పరిష్కరించకపోతే జిల్లా కలెక్టర్ వద్దకు వెళ్లి తమ సమస్యను చెప్పుకుంటామని స్పష్టం చేశారు.

ప్రపంచ మలేరియా దినోత్సవం

ప్రజాశక్తి - బుచ్చినాయుడు కండ్రిగ: శుక్రవారం ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా బుచ్చినాయుడు కండ్రిగ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి డాక్టర్ మాధవి, ఆరోగ్య అధికారి డివిఎస్ వెంకటేశ్వర్లు ర్యాలీ నిర్వహించి, ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం దోమలు వ్యాప్తి చెందకుండా సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు, ఆశాలు, ఏఎన్ఎంలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాశక్తి - సత్యవేడు: దోమ కాటును నివారించడం ద్వారా మలేరియా వ్యాధి బారిన పడకుండా నివారించవచ్చని సత్యవేడు మండలం దాసుకుప్పం పిహెచ్సి వైద్యులు అరుణ్ కిషోర్ తెలిపారు. శుక్రవారం దాసుకుప్పం పిహెచ్సి ఆధ్వర్యంలో మలేరియా నివారణ దినోత్సవం సందర్భంగా అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అరుణ్ కిషోర్ మాట్లాడుతూ మలేరియాపై అవగాహన కల్పించాలని. దోమల నుండి తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీహెచ్ఈఓ సుబ్రహ్మణ్యం, సూపర్వైజర్ నాగజ్యోతి, ఎంపీహెచ్ఏ షణ్ముఖనాథ్, ల్యాబ్ టెక్నీషియన్ మురళి మోహన్, సచివాలయ ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

యువతకు ఉద్యోగాలు కల్పించండి

ప్రజాశక్తి - సత్యవేడు: చదువుకున్న యువత ఉద్యోగం కల్పించాలనే మంచి ఉద్దేశ్యంతోనే కూటమి ప్రభుత్వం మెగా జాబ్ మేళాను నిర్వహిస్తుందని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం అన్నారు. అర్హత ఉన్న ప్రతి ఒక్క యువతకు ఉద్యోగాలు కల్పించాలని ఆకాంక్షించారు. శుక్రవారం సత్యవేడు లోని దాస్ జూనియర్ కాలేజీ వద్ద నిర్వహించిన మెగా జాబ్ మేళాకు ఎమ్మెల్యే హాజరై, జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. మెగా జాబ్ మేళా ద్వారా కంపెనీలకు చెందిన హెచ్.ఆర్ ప్రతినిధులు ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్కిల్ డెవలప్మెంట్ అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, యువత పాల్గొన్నారు.

ముందుకు సాగని మురుగు

ప్రజాశక్తి - పుత్తూరు: పుత్తూరు మున్సిపాలిటీ, జెండా మాను వీధి, జ్ఞాన జ్యోతి విద్యా మందిర్ విద్యాలయం సమీపంలో మురుగు నీరు వెళ్లేందుకు మున్సిపాలిటీ వారు గుంట తీసి వదిలేశారు. ఈ గుంట తీసి, సుమారు సంవత్సరం గడుస్తున్నా వారు స్పందించడం లేదు. ఆ గుంటలో సైడు కాలువ మురుగు నీరు చేరి దుర్వాసన వెదజల్లుతోంది. దోమలకు ఆవాసంగా ఆ ప్రాంతం మారింది. అక్కడి నివాసితులు పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా ఫలితం లేదు. రోడ్డుపై వెళ్లేవారు ఆ గుంతలో పడే ప్రమాదం కూడా ఉంది. మున్సిపల్ కమిషనర్ మంజునాథ్ గౌడ్ను వివరణ కోరగా.. అక్కడ కల్వర్టు కట్టడానికి ఏర్పాటు చేసి ఉన్నామని, కౌన్సిల్ సమావేశంలో పెట్టి నిధులు మంజూరు అయిన తర్వాత నిర్మాణం చేస్తామని తెలిపారు. త్వరగా కల్వర్టు నిర్మాణం చేపట్టాలని, ఈలోగా పారిశుధ్య నిర్వహణ చేయించి, దోమల బాధ, దుర్వాసన లేకుండా చేయాలని స్థానికులు కోరుతున్నారు.

అంగన్వాడి బడులు ఆదర్శంగా ఉండాలి

ప్రజాశక్తి - తిరుపతి డెస్క్ : పెళ్లకూరు మండలం, కానూరు రాజుపాలెం, ఎగువ కానూరు అంగన్వాడి స్కూలును ప్రస్తుతం ఉన్న ప్రాంతం నుంచి ప్రాథమిక పాఠశాల ఆవరణంలోకి మార్చడం జరిగింది. ఈ సందర్భంగా ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆఫీసర్ ఉమామహేశ్వరి అంగన్వాడి కేంద్రాన్ని శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడి భవన నిర్మాణానికి ప్రపోజల్స్ పంపామని తెలిపారు. ప్రస్తుతం ప్రాథమిక పాఠశాలలో అంగన్వాడి స్కూల్ నడుపుటకు అనుమతించిన ఎంఈఓ, ప్రధానోపాధ్యాయుడు, గ్రామస్తులకు సహకరించిన పెద్దలకు అభినందనలు తెలియజేశారు.

ట్రైనీ ఐపీఎస్కు సన్మానం



ప్రజాశక్తి - రామచంద్రపురం: రామచంద్రపురం మండల పోలీస్ స్టేషన్ ఎస్హెచ్ఓగా విధులు నిర్వర్తించిన ట్రైనీ ఐపీఎస్ బొడ్డు హేమంత్ను ఆర్సి పురం మీడియా మిత్రులు, పోలీస్ సిబ్బంది శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రవీంద్రనాథ్, ఏఎస్ఐ శేఖర్ రెడ్డి, పోలీస్ సిబ్బంది మదన్మోహన్, త్యాగరాజు, సురేష్, రాజశేఖర్, యోబు, మహేష్, వెంకటేష్, దివ్య, సుధాకర్, కంప్యూటర్ ఆపరేటర్ సురేష్, గుర్రప్ప, తంజావూరు నాగూర్ శెట్టి, దామోదర్ రెడ్డి పాల్గొన్నారు.

30లోగా రేషన్ కార్డు ఈ కేవైసీ చేసుకోండి

ప్రజాశక్తి - రామచంద్రాపురం: మండలంలోని రేషన్ కార్డు సభ్యులు ఈనెల 30వ తేదీలోగా ఈ కేవైసీ చేసుకోవాలని డిప్యూటీ తహసిల్దార్ ఎం.అన్వర్ భాష కోరారు. శుక్రవారం తహసిల్దార్ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ మండలంలో 11 రెవెన్యూ గ్రామాలలోని చౌక దుకాణాలలో 1533 మంది రేషన్ కార్డ్ లోని సభ్యులు ఈ కేవైసీ చేసుకోవాల్సి ఉందని తెలిపారు. ఈ కేవైసీని గ్రామ సచివాలయాలలో, ఎఫ్.పి షాప్ డీలర్స్ వద్ద చేసుకోవాలని తెలిపారు.

హాల్ టికెట్లు డౌన్లోడ్ చేసుకోండి

ప్రజాశక్తి - సత్యవేడు: రాష్ట్రవ్యాప్తంగా ఏప్రిల్ 30వ తేదీన నిర్వహిస్తున్న పాలిసెట్ ప్రవేశ పరీక్షలకు సంబంధించిన హాల్ టికెట్లు ఆన్లైన్లో డౌన్లోడ్ చేసుకోవచ్చని సత్యవేడు పాలిటెక్నికల్ కళాశాల ప్రిన్సిపాల్ ఉషా దేవి ఒక ప్రకటనలో తెలియజేశారు. 2025 పాలీసెట్ ప్రవేశ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు రాష్ట్ర సాంకేతిక విద్య, శిక్షణ బోర్డు హాల్ టికెట్లను ఆన్లైన్లో విడుదల చేసిందని ఆమె పేర్కొన్నారు. polyeetap.nic.in వెబ్సైట్లోకి వెళ్లి హాల్ టికెట్లను డౌన్లోడ్ చేసుకోవాలని కోరారు. పాలీసెట్ పరీక్షలు రాసేవారు హాల్ టికెట్లను ఆన్లైన్లో డౌన్లోడ్ చేసుకోవాలన్నారు. ఆఫ్లైన్లో అందుబాటులో ఉండదన్నారు.

పాఠశాలను అప్గ్రేడ్ చేయండి

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : పట్టణంలోని కాపు వీధిలో ఉన్న ఎంపీయుపీ స్కూల్ని ఉన్నత పాఠశాలగా చేయాలని పాఠశాల అభివృద్ధి కమిటీ చైర్మన్, విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాల ప్రధానోపాధ్యాయులకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దాదాపు 150 మంది పిల్లలు 1 నుండి 8 వ తరగతి వరకు చదువుతున్నారని తెలిపారు. అందులో 6 నుండి 8 వ తరగతి వరకు 69 మంది విద్యార్థులు ఉన్నారన్నారు. సరిపడా విద్యార్థులున్నారని, పాఠశాలను10 వ తరగతి వరకు అప్గ్రేడ్ చేయాలని కోరారు. పాఠశాలలో సరిపడా తరగతి గదులు, సరైన వసతులు ఉన్నాయని, ఉపాధ్యాయులు కూడా ఉన్నారని తెలిపారు. మండల విద్యాశాఖ అధికారి, ఉన్నతాధికారులు స్పందించి పాఠశాలలను ఉన్నత పాఠశాలగా అప్ గ్రేట్ చేయాలని కోరారు.

ఉచిత మెగా వైద్య శిబిరం

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : గూడూరు రెండవ పట్టణంలోని నెల్ క్యాస్ట్ పరిశ్రమలో రోటరీ క్లబ్ వెస్ట్ ఆధ్వర్యంలో నెల్ కాస్ట్ వారి సహకారంతో నెల్లూరు కిమ్స్ సూపర్ స్పెషలిటీ హాస్పిటల్ వారి వైద్య నిపుణులచే నెల్ క్యాస్ట్ ఫ్యాక్టరీలో మెగా వైద్య శిబిరం నిర్వహించి కార్మికులకు ఈసీజీ బీపీ, షుగర్, అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో రోటరీ అధ్యక్ష కార్యదర్శులు నాసిన నాగులు, చోళవరం గిరిబాబు, సీనియర్ రొటేరియన్స్ పాల్గొన్నారు.

వేటగాళ్ల వల.. ప్రాణాలు విలవిల..

- విద్యుత్ కంచె తగిలి గాలిలో కలుస్తున్న ప్రాణాలు
- అడవి పందుల కోసం కంచె వేస్తున్న వేటగాళ్లు
- పట్టించుకోని విద్యుత్, ఫారెస్ట్ అధికారులు
- సంవత్సర కాలంలో ఒక ఏనుగు, ముగ్గురు వ్యక్తులు మృతి
- కంచె వేస్తే కఠిన చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి - యర్రావారిపాలెం: మండలంలోని అటవీ సమీప గ్రామాలలో అడవి పందుల వేట పేరుతో విచ్చలవిడిగా కరెంటు కంచె వేస్తుండడంతో గడచిన సంవత్సరకాలంలోనే ఒక ఏనుగు, ముగ్గురు వ్యక్తులు పొలాల వద్ద కరెంట్ షాక్కు గురై ప్రాణాలు కోల్పోయారు. మండలంలోని నెరబైలు, గుండాల బైలు, ఉస్తికాయలపెంట, చింతగుంట, నల్ల సముద్రం, మడి చెరువ ల దగ్గర్లోని పంట పొలాల వద్ద అడవి పందులను వేటాడడానికి హై పవర్ విద్యుత్ కోసం సింగిల్ కేబుల్ వైరుతో బీరు బాటిల్తో చుట్టి అడవి పందులను చంపుతున్నారు. స్థానిక రైతులు ప్రమాదవశాత్తు తెలియకుండా పొలాల వద్దకు వెళ్లడంతో విద్యుత్ తీగ తగిలి క్షణాల్లో ప్రాణాలు కోల్పోతున్నారు.

ఒక ఏనుగు, ముగ్గురు మనుషులు..

నెరబైలు పంచాయతీ, పులిబోనుపల్లి సమీపంలోని మడి చెరువు దగ్గర అడవి పందుల కోసం స్థానికులు వేసిన కరెంటు కంచె తగిలి మదపుటేనుగుతో పాటు, నెరబైలు తురకపల్లికి చెందిన ఒక ముస్లిం రైతు మృతి చెందారు. దీంతోపాటే సహ ఫారెస్ట్ అధికారులు పోస్టుమార్టం చేసి అనారోగ్యంతో మృతి చెందాడని భూటకపు రికార్డులు సృష్టించారు. అలాగే కూరపత్తి వారిపల్లి పంచాయతీ, గంపల మాదిగ పల్లి సమీపంలో పులిచెర్లకు చెందిన ఒక యువకుడు కరెంట్ షాక్ గురై మృతి చెందగా, ఒకరోజు క్రితం చింతకుంట పంచాయతీ వచ్చారవాండ్ల పల్లి సమీపంలో శ్రీకాంత్ అనే యువకుడు ఈ కంచె తగిలి షాక్ గురై మృతి చెందారు.

పట్టించుకోని విద్యుత్ అధికారులు

మండలంలో కరెంట్ షాక్ గురై జీవాలు, మనుషులు మృతి చెందుతుంటే విద్యుత్ శాఖ అధికారులు ఏ మాత్రం పట్టించుకోకపోవడం పలువురు విమర్శలు వస్తున్నాయి. ఇప్పటికైనా విద్యుత్ శాఖ ఎట వేటగాళ్లపై దృష్టి పెట్టి, కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

వేటగాళ్లపై కఠిన చర్యలు తీసుకుంటాం :ఎఫ్ఆర్ ఓ

అడవి పందుల కోసం కరెంటు కంచె వేసి, మనుషుల ప్రాణాలు పోవడానికి కారణం అవుతున్న వేటగాళ్లపై నిఘా పెట్టి కఠిన చర్యలు తీసుకుంటామని భాకరాపేట అటవీ క్షేత్ర అధికారి ఎన్.వెంకటరమణ పేర్కొన్నారు. విద్యుత్, పోలీస్ అధికారుల సహకారంతో భవిష్యత్తులో ఇలాంటివి జరగకుండా తగిన చర్యలు తీసుకుంటామన్నారు.

గనులు ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలకు కేటాయించాలి

ధర్నా చేస్తున్న కేంద్ర మాజీ మంత్రి చింతా మోహన్ తదితర కాంగ్రెస్ నాయకులు

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : సిలికా, ఇసుక, క్వార్ట్ గనులను ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలకు కేటాయించాలని కేంద్ర మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చింతామోహన్ డిమాండ్ చేశారు. శుక్రవారం గూడూరు సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట కాంగ్రెస్ పార్టీ నాయకులు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆ ఇద్దరు, ముగ్గురికే ఇసుక, క్వార్ట్ గనులు ఇస్తున్నారన్నారు. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలు ఆర్థికంగా ఎదగాలంటే ఎలా..? అని ప్రశ్నించారు. వాళ్ళను ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని విమర్శించారు. చిల్లకూరు మండలంలో వందల ఎకరాల్లో ఇసుక గనులు ఉన్నాయన్నారు. అలాగే వెంకటగిరి సమీపంలో సైదాపురంలో క్వార్ట్ గనులు ఉన్నాయన్నారు. గూడూరు సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా వెంటనే స్పందించి ఇసుక, క్వార్ట్ గనులను ఎస్సీ, ఎస్టీ ఓబీసీ నిరుద్యోగ యువతకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. చదువుకున్న బిడ్డలు ఎస్సీలలో, ఎస్టీల్లో, ఓబీసీల్లో చాలా మంది ఉన్నారన్నారు. సామాజిక న్యాయం గురించి చాలా మంది అసెంబ్లీలో మాట్లాడతారు కానీ, అది ఆచరణలోకి రావట్లేదన్నారు. ఇసుక, క్వార్ట్ గనులు కూడా అన్ని సామాజిక వర్గాలకు కేటాయించాలని, సామాజిక న్యాయం పాటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రామకృష్ణ, వెంకటయ్య, చందనమూడి శివ, పెంచలయ్య, దయాకర్, పూల చంద్రశేఖర్లు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : అఖిల భారతీయ క్షత్రియ మహాసభ ఆధ్వర్యంలో చపాళ్యం, ఎంపీపీ స్కూల్లో వాసన్ ఐ కేర్ హాస్పిటల్ వారిచే శుక్రవారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. కంటికి పరీక్షలు చేసి 50 మందికి ఆపరేషన్, కంటి అద్దాలకు 45 మందిని ఎన్నిక చేసారు. తిరుపతి ఆస్టర్ నారాయణాద్రి హాస్పిటల్ వారిచే బీపీ, షుగర్, ఈసీజీ, జనరల్ చెకప్లు చేశారు. ఉచిత మందులు అందించారు. ఈ వైద్య శిబిరానికి డాక్టర్ రవిరాజు, చమర్తి శోభారాజు.. మద్రాస్, శరత్ కుమార్ రాజు, హై కోర్ట్ అడ్వైకేట్, అతిధులుగా విచ్చేసారు. ఈ కార్యక్రమంలో అఖిల భారతీయ క్షత్రియ మహా సభ 1897, ఆంధ్రప్రదేశ్, ప్రెసిడెంట్ చంద్రశేఖర్ రాజు, కార్యదర్శి కోనేటిరవిరాజు, ట్రెజరర్ శివకుమార్ రాజు, యుత్ ప్రెసిడెంట్ బాలసుబ్రమణ్యం రాజు, తిరుపతి జిల్లా అధ్యక్షులు జి.రామచంద్ర రాజు, అన్నమయ్య జిల్లా ప్రెసిడెంట్ అంజనరాజు, ట్రెజరర్ శివరామరాజు, డాక్టర్ శ్రావణి, డాక్టర్ ప్రదీప్, గోపినాథ్ రెడ్డి, పిఆర్ఓ, వెంకటేష్, మౌళిధర్,ఎంపిపి స్కూల్, హెడ్ మాస్టర్ రేవతి, రాచ పాళ్యం కృష్ణమరాజు, ప్రతాప్ రాజు, ప్రకాష్ రాజు, కృష్ణమ రాజు, చరణ్, విజయలక్ష్మి, కాత్యాయిని, ద్రాక్షయని, జానిషి, సుబ్బులమ్మ, చంద్రకళ, గ్రామ సభ్యులు పాల్గొన్నారు.

విశ్రాంత ఉపాధ్యాయుడికి సన్మానం

ప్రజాశక్తి - పిచ్చాటూరు: హనుమంతాపురం ప్రాథమికపాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రసేనుడు పదవీ విరమణ చేశారు. ఈ నేపథ్యంలో శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో ఆయనను ఎంఈఓ హేమమాలిని ఘనంగా సత్కరించారు. ఈకార్యక్రమంలో ఈఈఓ, డిప్యూటీ ఎంపీడీఓ, ఉపాధ్యాయులు నరేష్, కుప్పరాజు, బాలాజీ, సుందర్, మదన్, త్రివేణి, సురేఖ, రూప, ఫైరోజ్, ఉపాధ్యాయ బృందం, రిటైర్డ్ టీచర్ వెంకటేశ్వర్లు, కామాక్షయ్య, సత్యనారాయణలు పాల్గొన్నారు.

హోటల్ మేనేజ్మెంట్ కోర్సులకు దరఖాస్తుల ఆహ్వానం

మాట్లాడుతున్న ప్రిన్సిపల్ రమణ ప్రసాద్

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): స్టేట్ ఇన్స్ టిట్యూట్ ఆఫ్ హోటల్ మేనేజ్మెంట్ క్యాటరింగ్ టెక్నాలజీ అండ్ అప్లైడ్ న్యూట్రీషియన్ (షిమ్)లో వివిధ రకాల కోర్సులకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్. రమణ ప్రసాద్ తెలిపారు. శుక్రవారం తిరుపతి ప్రెస్ క్లబ్లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మూడు సంవత్సరాల బిఎస్సి కోర్సుకు ఇంటర్లో 40 శాతం మార్కులు పైన సాధించిన వారు దరఖాస్తు చేసుకోవచ్చని, కోర్సులో భాగంగా ఎఫ్ అండ్ బి ఉత్పత్తి, ఎఫ్ అండ్ బి సేవలు, ఫ్రంట్ లైన్ అండ్ హౌస్ కీపింగ్ శిక్షణ, 4 నెలలపాటు ఫైవ్ స్టార్ హోటల్లో ప్రత్యక్ష శిక్షణను ఇస్తామన్నారు, క్రాఫ్ట్ కోర్స్ ఇన్ ఫుడ్ ప్రొడక్షన్ అండ్ పెటిసరి కోర్సుకు పదో తరగతి పాసైన వారు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. సర్టిఫికెట్ కోర్స్ ఇన్ ఫుడ్ అండ్ బేవరేజ్ సర్వీసెస్కు పదవ తరగతి పాస్ అయిన వారు దరఖాస్తులు చేసుకుంటే ఐదు నెలలపాటు రెస్టారెంట్, బార్ సర్వీసు నేర్పించి ఒక నెలపాటు ఫైవ్ స్టార్ హెూటల్లో ట్రైనింగ్ ఇవ్వబడుతుందన్నారు. కోర్సులు పూర్తయిన తర్వాత ప్రముఖ ఫైవ్ స్టార్ హెూటల్లో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు. శిక్షణలో బాల బాలికలకు వేరువేరుగా హాస్టల్ సదుపాయం ఉందన్నారు. మరిన్ని వివరాలకు 9701343846, 9100558006కు సంప్రదించాలన్నారు.

కూలి గిట్టుబాటయ్యేలా చూడండి

ప్రజాశక్తి -ఏర్పేడు : మండలంలోని బండారుపల్లి పంచాయతీలో జరుగుతున్న ఫారం పాండు పనులను పీడీ సివి శ్రీనివాస్ ప్రసాద్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వేసవిలో కూలీలకు వ్యవసాయ పనులు అంతంత మాత్రం ఉన్నందువలన వారి జీవన ఉపాధి సాగించేందుకుగాను ప్రతి దినం ఉపాధి కూలికి 300 రూపాయలు కూలి గిట్టుబాటు అయ్యేలా పని చేయించాలని ఆదేశించారు.

కార్మికుల భద్రతపై చెలగాటాలాడొద్దు

ప్రజాశక్తి- ఏర్పేడు : ఫాక్స్ లింక్ కంపెనీ కార్మికుల ప్రాణాలతో చెలగాటాలాడుతోందని ఏర్పేడు సిఐటియు నాయకులు మండిపడ్డారు. రేణిగుంట మర్రిగుంట వద్ద ఇటీవల జరిగిన కార్మికుల బస్సు బోల్తా ఘటన అందరిని కలచి వేస్తోందన్నారు. ఈ ఘటన జరిగిన నాలుగు రోజుల క్రితమే ఏర్పేడు సిఐటియు నాయకులు ఫాక్స్ లింక్ కంపెనీ వద్ద కార్మికుల బాధ్యతపై కంపెనీ నిర్లక్ష్యం వహిస్తున్నదని వీడియో రిలీజ్ చేయడం జరిగిందని తెలిపారు. అయినా అధికారులు పట్టించుకోకపోవడంతో ఈ దుర్ఘటన జరిగిందని సిఐటియు నాయకులు కరిముల్లా అన్నారు. బస్సు డ్రైవర్ల కార్మిక సోదరులకు తక్కువ టైం కేటాయించడంతో ఈ ఘటనకు మూల కారణమని పేర్కొన్నారు. కంపెనీ వద్ద ఎవరిని అడిగినా ఎటువంటి సమాధానం లేకపోవడం ప్రశ్నార్థకమని మండిపడ్డారు. ఈ ఏరియాలోని కంపెనీలు బస్సు సీట్ కెపాసిటీ కన్నా ఎక్కువ మోతాదులో ప్రయాణించడంతో ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయని తక్షణమే ట్రాన్స్పోర్టేషన్ అధికారులు చర్యలు తీసుకుని వాహనాల పనితీరు వాటి కాలపరిమితి పరిగణలోకి తీసుకుని చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో రంగయ్య, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

టిడిపి హయాంలోనే మత్స్యకారుల అభివృద్ధి

ప్రజాశక్తి -కోట : టిడిపి ప్రభుత్వ హయాంలోనే మత్స్యకారుల అభివృద్ధి జరిగిందని తిరుపతి పార్లమెంట్ మైనార్టీ నాయకులు షేక్ జలీల్ అహ్మద్ అన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం కోట మండలంలోని స్థానిక మత్స్యశాఖ కార్యాలయం వద్ద విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ వేట నిషేధం సమయంలో మత్స్యకారులకు భరోసా కింద కోట మండలంలో 251 మంది మత్స్యకార కుటుంబాలకు 50 లక్షల ఇరవై వేల రూపాయలు శ్రీకాకుళంలో సీఎం చంద్రబాబు చేతుల మీదగా అందజేస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల హామీల్లో భాగంగా వేట నిషేధం సమయంలో మత్స్యకారుల కుటుంబ పోషణకు 20వేల రూపాయలు చొప్పున అందజేస్తున్నారని అన్నారు. గత ప్రభుత్వం అందిస్తున్న 10 వేల రూపాయల నుండి 20వేలుకు పెంచి అందిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో తిరుపతి పార్లమెంట్ మైనార్టీ నాయకులు షేక్.జలీల్ అహ్మద్,మత్స్యశాఖ అధికారి రెడ్డి నాయక్,ఎంపీటీసీలు దారా.సురేష్,షేక్. సంసుద్దీన్,వెంకన్నపాలెం పంచాయతీ సర్పంచ్ కోకర్ల.మధు యాదవ్,టిడిపి సీనియర్ నాయకులు మారంరెడ్డి.శ్రీధర్ రెడ్డి,అక్బర్ బాషా లు ఉన్నారు.

కులం పేరుతో దూషించి దౌర్జన్యం చేస్తున్నారు

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): చిత్తూరు జిల్లా, నగరి మున్సిపాలిటీ, వేలావడి గ్రామపంచాయతీలో కొంతమంది పెత్తందారులు బీసీలమైన తమపై కుల దూషణలు చేస్తూ దౌర్జన్యకాండకు దిగుతున్నారని బాధితురాలు నిర్మల వాపోయారు. శుక్రవారం తిరుపతి ప్రెస్ క్లబ్లో విలేకరుల సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం తిరుపతి జిల్లా కార్యదర్శి కల్లూరు నాగరాజు గౌడ్తో కలిసి ఆమె మాట్లాడారు. తమకు వంశపారపర్యంగా వస్తున్న భూమిని గ్రామకంఠంగా చూపుతూ హద్దురాళ్ళను ఉద్దేశపూర్వకంగా నాటించారని ఆవేదన వ్యక్తం చేశారు. కౌన్సిలర్ గాయత్రి భర్త రామకృష్ణారావు, వెంకటాచలం, సరోజమ్మ, వెంకట్ అనే వ్యక్తులు తమను కుల పరంగా దూషిస్తూ, ప్రభుత్వం మాది అంటూ ఇష్టానుసారం వ్యవహరిస్తున్నారన్నారు. వైసీపీలో కౌన్సిలర్గా గెలిచిన గాయత్రి భర్త రామకృష్ణారావు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పార్టీ మారి బీసీలను అణగదొక్కే ప్రయత్నం చేస్తున్నారని, బీసీల పార్టీ అని చెప్పుకునే టిడిపి పెద్దలు, మమ్మల్ని కుల పరంగా దూషిస్తూ దౌర్జన్యం చేస్తున్న వారిపై కఠినంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. లేకపోతే బీసీలు అందరం ఐక్యమై ఐక్య పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో తరంగిణి, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

27 నుండి తైక్వాండో ఉచిత శిక్షణ ప్రారంభం

ప్రజాశక్తి - తిరుపతి టౌన్: ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ అథారిటీ ఆదేశాల మేరకు డిస్టిక్ స్పోర్ట్స్ అథారిటీ సహకారంతో ఈ నెల 27వ తేదీ నుంచి మే 31వ తేదీ వరకు ఉచితంగా తైక్వాండో శిక్షణ ప్రారంభమవుతుందని గ్రాండ్ మాస్టర్, టీటీడీ విద్యాసంస్థల తైక్వాండో కోచ్ డాక్టర్ కొమ్మినేని గోపి నాయుడు ప్రకటనలో తెలిపారు. టీటీడీ అడ్మినిస్ట్రేషన్ బిల్డింగ్ ఎదురుగా ఉన్న శ్రీగోవిందరాజ హై స్కూల్ లో ప్రతిరోజు ఉదయం 6 నుంచి 8 వరకు శిక్షణ ఉంటుందని తెలిపారు. మే1 నుంచి 31వ తేదీ వరకు ప్రతిరోజు క్రమం తప్పకుండా రెగ్యులర్ గా వచ్చే క్రీడాకారులకు శాప్ వారు అందించే సర్టిఫికెట్లు అందజేస్తామన్నారు. బాలికలకు శిక్షకురాలిగా భవిష్య, బాలలకు శిక్షకుడిగా ధీరజ్ వ్యవహరిస్తారని తెలిపారు. వేసవి సెలవుల్లో విద్యార్థినీ, విద్యార్థులందరూ ఈ ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. మరిన్ని వివరాలకు 98853 71500, 70135 91635 నెంబర్లను సంప్రదించాలన్నారు.

చలివేంద్రం ఏర్పాటు: ఆర్డీఓ

ప్రజాశక్తి -తిరుపతి టౌన్: ఆర్డీఓ కార్యాలయానికి వచ్చే ప్రజలకు, కార్యాలయ మార్గం గుండా ప్రయాణించే వాహనదారులకు, పాదచారుల సౌకర్యార్థం వేసవి ఎండల తీవ్రత రీత్యా శుక్రవారం ఆర్డీఓ కార్యాలయ ప్రాంగణం వెలుపల చలివేంద్రంను ఏర్పాటు చేశామని తిరుపతి ఆర్డిఓ రామ్మోహన్ తెలిపారు.

వడ దెబ్బ మృతులకు పరిహారం ఎలా..?



ఎండలో పని చేస్తున్న ఉపాధి హామీ కూలీలు

ప్రజాశక్తి - ఓజిలి : ఈ ఏడాది వేసవిఎండలు మండుతున్నాయి. వృత్తిదారులు, వ్యవసాయ కూలీలు, ఉపాధి వేతనదారులు, శ్రామికులు, రైతులు జీవనోపాధికోసం ఎండను లెక్కచేయకుండా పని చేయాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ నేపథ్యంలో వడదెబ్బకు గురయ్యే అవకాశం ఉంది. అనుకోని సంఘటనలు ఏమైనా జరిగితే ఆ కుటుంబం కోలుకోలేని విధంగా నష్టపోతుంది. ఇలాంటి సమయాల్లో ప్రభుత్వం నుంచి నష్టపరిహారం పొందాలంటే అవగాహన అవసరం. వడదెబ్బకు గురవుతున్న చాలా మందికి నష్టపరిహారం ఎలా పొందాలో అవగాహనలేదు. ఇలాంటి వారికి నిపుణులు పలు సూచనలు అందజేస్తున్నారు. వడదెబ్బకు గురైతే ప్రభుత్వం నష్టపరిహారం మంజూరు చేస్తుంది. దీనికి సంబంధించి ప్రతి మండలానికి ఒక కమిటీ ఉంటుంది. ఆ కమిటీ వడదెబ్బకు గురై చనిపోయిన వారి వివరాల నివేదికను కలెక్టర్ పంపిస్తుంది. ఆయన పరిశీలించి పరిహారాన్ని విడుదల చేయడం జరుగుతుంది.

సభ్యులుగా అధికారులు

వడదెబ్బ మృతుల నిర్ధారణకు కమిటీలో మండల వైద్యాధికారి, తహశీల్దారు, సబ్ ఇన్స్పెక్టర్లు సభ్యులుగా ఉంటారు వడదెబ్బతో మృతి చెందితే, కమిటీ సభ్యులకు తప్పకుండా సమాచారం ఇవ్వాలి. ఆ వ్యక్తి వడదెబ్బతో మృతిచెందినట్లు వైద్యాధికారి ధ్రువీకరించాలి. అనంతరం పోలీసులు, కుటుంబ సభ్యుల నుంచి ఫిర్యాదు తీసుకుని కేసు నమోదు చేసి సమీపంలోని ఆసుపత్రికి మృతదేహాన్ని తరలించి పోస్టుమార్టం నిర్వహిస్తారు. ఆ నివేదిక వైద్యాధికారి పోలీసులు ఎఫ్ఐఆర్ ఆధారంగా వడదెబ్బ మృతిగా నిర్ధారిస్తారు. ఈ నివేదికను మండల తహశీల్దారు ద్వారా ఆర్డిఓకు అక్కడ నుంచి కలెక్టర్ కార్యాలయానికి పంపుతారు.

పరిహారంతో ఆసరా

వడదెబ్బ తగులుతున్న వారిలో అధికశాతం కూలి పనులకు వెళ్లే వారు ఉన్నారు. అనుకోకుండా వీరు మరణిస్తే వడదెబ్బ పరిహారం గురించి అవగాహన లేకపోవడంతో. సమాచారం అందజేయ లేకపోతున్నారు. వడదెబ్బతో మృతి చెందినవారికి నష్టపరిహారం అందితే వారి కుటుంబసభ్యులకు ఎంతోకొంత ఆసరాగా ఉంటుంది.

- కె. స్వప్న, సబ్ ఇన్స్పెక్టర్. ఓజిలి

పోస్టుమార్టం తప్పనిసరి

వేసవిలో వేడి గాలుల వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుంది.అనుకోని సంఘటనల వల్ల వ్యక్తి మరణిస్తే కుటుంబంలో వ్యక్తులకు నష్టపరిహారం అందుతుంది. మరణించిన వ్యక్తికి తప్పనిసరిగా పోస్టుమార్టం నిర్వహించాల్సి ఉంటుంది. పరిహారం అందితే బాధిత కుటుంబాలకు కొంతైనా మేలు జరుగుతుంది.

-డాక్టర్. జి. హిమజ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఓజిలి

కలెక్టర్కు నివేదిక పంపుతాం

వడదెబ్బతో ఎవరైనా మరణిస్తే త్రిసభ్య కమిటీకి సమాచారం ఇవ్వాలి. వైద్యాధికారి, సబ్ ఇన్స్పెక్టర్ సదరు వివరాలు మాకు ఇస్తే రెవెన్యూ డివిజన్ అధికారులకు, కలెక్టర్ కార్యాలయంకు నివేదికను సమర్పిస్తాం. వడదెబ్బ పరిహారం గురించి అవగాహనతో ఉండాలి.

- ఏ. పద్మావతి, తహశీల్దార్ ఓజిలి

సిబ్బందికి సన్మానం

ప్రజాశక్తి - తిరుపతి డెస్క్: పెళ్లకూరు మండలం, రక్షణ నిలయంలో విధులు నిర్వహించి, ఉద్యోగరీత్యా వేరే ప్రాంతాలకు వెళుతున్న సిబ్బంది శ్రీనివాసులు, రామకృష్ణ, రామసుబ్బమ్మలను ఎస్సై నాగరాజ్ సన్మానించారు. అనంతరం శిరసనంబేడుకు చెందిన టిడిపి యువ నాయకుడు కళ్యాణ రెడ్డి రక్షణ నిలయానికి ఒక వాటర్ కూలర్ను బహుమతిగా అందించారు.

క్రైం న్యూస్

ఎర్రచందనం స్వాధీనం

ప్రజాశక్తి - యర్రావారిపాలెం: భాకరాపేట అటవీ క్షేత్ర అధికారి ఎన్.వెంకటరమణకు అందిన సమాచారం మేరకు గురువారం రాత్రి 9 గంటల ప్రాంతంలో బోడెవాండ్లపల్లి పరిసర ప్రాంతంలో ఎలమంద మీదుగా అక్రమంగా కారులో ఎర్రచందనం తరలిస్తున్నారని తెలిసి అటవీశాఖ అధికారులు అప్రమత్తమయ్యారు. సిబ్బందితో కలిసి బోడెవాండ్లపల్లి సమీపంలో గల పెట్రోల్ బంకు దగ్గర రాత్రి 10 గంటల ప్రాంతంలో కారును వెంబడించగా కారు డ్రైవరు, టూవీలర్లో ఉన్న ఇద్దరు వ్యక్తులు వాహనాలను వదిలి మామిడి తోటలోకి పారిపోయారు. కారును పరిశీలించగా 13 ఎర్రచందనం కొయ్యలు పట్టుబడ్డాయి. పట్టుపడ్డ ఎర్రచందనం కొయ్యలు బరువు సుమారు 319 కేజీలు ఉండగా, వీటి విలువ 16 లక్షలు ఉంటుందని అధికారులు అంచనా వేశారు. పారిపోయిన స్మగ్లర్ల కోసం ముమ్మరంగా గాలింపు చర్యలు చేపడుతున్నట్లు అధికారులు తెలిపారు.

హత్యాయత్నం కేసులో ఇద్దరి అరెస్ట్

ప్రజాశక్తి -ఏర్పేడు : గురువారం రాత్రి 7 గంటల సమయంలో గోవిందవరం, బి. సి కాలనీ సమీపంలోని డంపింగ్ యార్డ్ వద్ద, గోవిందవరం నివాసితుడు శరత్ నాయుడుతో గేరికోట రవి, నక్క జగన్లు గొడవ పడ్డారు. రవి, జగన్లు బీర్ బాటిళ్లతో శరత్ నాయుడు తలపై, ముఖంపై పలు మార్లు కొట్టి రక్త గాయాలు చేశారు. ఈ ఘటనపై అందిన ఫిర్యాదు మేరకు ఏర్పేడు ఎస్సై శ్రీకాంత్ రెడ్డి, రవి, జగన్లపై హత్యాయత్నం కేసు నమోదు చేసినట్లు తెలిపారు. శుక్రవారం మేర్లపాక టోల్ ప్లాజా వద్ద వారిరువురిని అరెస్టు చేసి రిమాండుకు పంపామన్నారు.

పంట పొలంలో ఏనుగు

ప్రజాశక్తి - చిన్నగొట్టిగల్లు : స్థానిక ఎగవూరు పంచాయతీ బొగ్గల వారి పల్లి సమీపంలో పట్టపగలు ఓ పెద్ద ఏనుగు వరి పైబడి ధ్వంసం చేసింది. గమనించిన గ్రామస్తులు గట్టిగా అరవడంతో పంట పొలం నుంచి వెనుదిరిగింది. గుంపు నుండి వేరుపడిన పెద్ద ఏనుగు ఎటు వెళ్లాలో తెలియక పంట పొలంపై వెళ్లేందుకు ప్రయత్నించినట్లు గ్రామస్తులు చెబుతున్నారు గట్టిగా కేకలు వేయడంతో అక్కడి నుండి వెళ్లినట్టు చెబుతున్నారు భయపడి వెంబడించలేదని, అది ఎటు వెళ్లిందో తెలియదని చెప్పారు .

పొలంలో మట్టి సేకరణ పై అవగాహన

ప్రజాశక్తి - రేణిగుంట : జిల్లా వ్యవసాయ అధికారి ఎస్ ప్రసాద్ రావు రేణిగుంట మండలంలోని ఎలమండ్యం గ్రామంలో మట్టి పరీక్షల నిమిత్తం రైతుల పొలాల నుంచి మట్టిని సేకరించే విధానాన్ని తెలియజేశారు. మండలంలోని ప్రతి ఒక్క రైతు వారి యొక్క పొలంలో ఉన్న మట్టిలో పోషకాల లభ్యత, సేంద్రీయ కర్బనం తెలుసుకుని దానికి అనుగుణంగా వ్యవసాయం చేస్తే ఖర్చులను తగ్గించుకొని దిగుబడులను పెంచుకునే అవకాశం ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సునీల్ కుమార్, రైతు సేవ కేంద్రం అధికారి లోకేష్ రైతులు పాల్గొన్నారు.

ఉద్యోగుల సంక్షేమం ప్రభుత్వ బాధ్యత

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: ప్రభుత్వ పథకాలు పూర్తి స్థాయిలో అమలు చేస్తున్న ఉద్యోగ, ఉపాధ్యాయుల సంక్షేమం బాధ్యత ప్రభుత్వాలపై ఉందని ఎస్టీయూ రాష్ట్ర కార్యదర్శి, తిరుపతి జిల్లా ఇన్చార్జి ఆదినారాయణ రెడ్డి అన్నారు. శుక్రవారం ఉదయం శ్రీకాళహస్తి పట్టణంలోని బాలురు ఉన్నత పాఠశాలలో ఎస్టీయూ తిరుపతి జిల్లా శాఖ ప్రథమ కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిలుగా ఆదినారాయణతో పాటు ఎస్టీయూ రాష్ట్ర ఉపాధ్యాయ వాణి సంపాదకులు గాజుల నాగేశ్వరరావు, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు గంటా మోహన్ హాజరై ప్రాథమిక విద్యా వ్యవస్థ పటిష్టంగా ఉండాలని అందుకు ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలను కొనసాగించాలన్నారు. ఉన్నత పాఠశాలల్లో 3, 4, 5 తరగతులను తొలగించమంటే, 1,2 తరగతులను నేడు విలీనం చేస్తున్నారు. దీని వల్ల గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న పేద విద్యార్థులకు విద్యను దూరం చేయడమన్నారు. రమేష్ బాబు, జగన్నాథం, కఠారి మోహన్ రెడ్డి, మోహన్ రెడ్డి, గురుప్రసాద్, యువశ్రీ మురళి, హరికష్ణ తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE XII ADDL DIST JUDGE:: SRIKALAHASTI
I.A.NO. 980/2024
A.S.NO. /2025

Between
V.Purushotham Naidu ...Petitioner/Appellant
And
K.Munesh ...Respondent

NOTICE TO RESPONDENT

TO
Kalavakolu Munesh, S/o. K.Munirathnam Naidu, D.No.19-9-37/KH, Lakshmi puram, Tirupati.

పై కనిన పిటిషన్ Appeal లేటుగా వేసినందు పిటిషన్లో Respondent కి నోటీసు నిమిత్తము వాయిదా 1-5-2025 యున్నది.కావున I.A.No. 980/2024, A.S.No. /2025 పై తెలిపిన తేదీన ఉదయం 10:30 ని॥లకు పై కోర్టులో వ్యక్తిగతంగాగానీ లేదా ప్లీడరు ద్వారాగానీ ఆక్షేపణలు వున్న యెడల తెలుపవలయును. లేనిచో పై కోర్టువారు మీ పరోక్షముగా విచారించి తీర్మానించబడును.

వాయిదా: 1-5-2025

A.SUDHAKAR, B.A., BL.,
Advocate for Petitioner
Cell: 9440425335

మహారాజశ్రీ గూడూరు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
I.P. No. 20 of 2025.

Lokku Renuka ...Petitioner / Creditor
Vs.
1. Alimili Veeraraghavaiah and ...Respondent / Debtor
2. Alimili Maheswari ...Respondent

జనరల్ నోటీసు

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడం ఏమనగా పై నెంబరులోని 1వ రెస్పాండెంట్ తమకు ఉన్న బాకీలను తీర్చికుండా పిటిషన్ షెడ్యూల్ అస్తిని బాకీ దార్లకు చెందకుండా చేయాలనే ఉద్దేశముతో 2వ రెస్పాండెంట్ తో కుమ్మక్కై సెటిల్మెంట్ దస్తావేజు ద్వారా ఇచ్చివేసినారు. కావున 1వ రెస్పాండెంట్ను ఇన్సాల్వెంట్గా నిర్ణయించి తేదీ 25-01-2025 న 1వ రెస్పాండెంట్ 2వ రెస్పాండెంట్ కు వ్రాసి ఇచ్చిన సెటిల్మెంట్ దస్తావేజు రద్దు కోరుచు పై నెంబరు I.P దాఖలు చేసినందున ఇంకను ఎవరికైనా ఎలాంటి ఆక్షేపణలు ఉన్నయెడల తేదీ 27-06-2025న పై కోర్టు ఎదుట ఉదయం 10.30 గం॥లకు హాజరై తెలుపుకోవలసినది. లేని యెడల ఆక్షేపణలు లేనట్లుగా తీర్మానం చేయుదురని తెలియ చేయడమైనది.

SCHEDULE

Tirupati Dist.-Tirupati Registration Dist.- Gudur Sub-Registration Dist.- Gudur Mandal-Kommaneturu Panchayat - Kommaneturu village - Sy. No. 178-6-Ac. 0-35.6-Dry land along with all easement rights and within the following boundaries:-
East: Land of Kokolu Mahesh;
South: Land of Kokolu Mahesh;
West: Land of Vedicherla Chenchala Rao; and
North: Varava Kaluva

వై. అరవింద్, ఎం.బి.ఏ., ఎల్ఎల్.బి.,
పిటీషనరు తరపు న్యాయవాది,
గూడూరు.